### 7 రంగము.

(రామస్వామిగారిల్లు యింటిముందు పెండ్లిపందిర బాజాలు వాగుతుంటాయి చాలా హడావడిగా వుంటుంది)

రా :—ఓరే బాబూ బ్రాహ్మణ్ణు సుబ్బరంగా వంటచేస్తున్నారో లేదో చూడు అన్ని కూరలు అవి బాగుండాలి. లేకపోతే బంధువులు ఆక్షేపిస్తారు సుమా, అబ్బాయీ రంగా, ఆడవాళ్లను పేరంటం ముస్తాబయి రమ్మనూ చుట్టాలిళ్లకు వెళ్లి చెప్పాలి,

(నిష్క్రమించును)

(ఒక కారు రామస్వామి యింటి పెరటివైపునకు వచ్చి నిలబడుతుంది డ్రైవరు హారన్ బాం, బాం అని అనిపించును యింతలో కమల పసుపుచీరతో పెరటితలుపుతీయును రావు అమాంతంగా ఆమెను యెత్తుకొని కారులోనికెక్కును కారు అతివేగముతో పోవును) (ఒకగంట అయిన తరువాత)

రా :—అమ్మోయి, అమ్మోయి, అంతా పాడయింది. దొంగ వెధవ తీసుకుపోయాడట ఓరి చిన్నవాడా ఓరి పెద్దవాడా పోలీసుకు రిపోర్టుచేసి తీసుకరండి. లేవండి లేవండి (అని పరుగెత్తును అంతా కోలాహలంగా వుండును. తెరపడును.)

### 8 రంగము

(భద్రగిరి కొండదగ్గర రెండు కారులాగును అందుండి రామస్వామి, డా॥ రామారావు మొదలయినవారుదిగుదురు)

రా :—అయ్యో, కొండమీద యెవరయినా పెండ్లివాళ్లున్నారా.

ఒకడు:—వున్నారండీ, మీరు వారికి చుట్టాలేంటి, యింత ఆలస్యంగా వచ్చారేమండీ లగ్నం అయిపోయి ½ గంటకావచ్చిందది.

డా॥ రా:—ఆ, అయిపోయిందా ?

(అందరూ గబగబా మెట్లెక్కుదురు)

అంతా అయిపోయింది మనమేమిచేస్తాము.

రా :—పిల్లనడిగిచూద్దాము బలాత్కారంగా అయితే కేసు పెట్టిద్దాము. లేకపోయినట్లయితే పూరుకోవలసిందే. ఇంకేమయినా దారిలేదురా బాబూ ?

డా॥ రా:—యింకేమిదారి అదేదారి.

రా :—అయితే బాబూ వెంకటరావూ నీవు కారులో యింటికివెళ్లి పెండ్లివారిని బ్రతిమాలి పంపించే. నాయనా పరువుపోయింది వాళ్ల కర్చులడబ్బు యిచ్చి నాకేమీ ఒంట్లో బాగులేదు.

(నిష్క్రమించును.)

### 9 రంగము.

రా :—అవునా్రి వెధవా యేదినాపిల్ల. నిన్ను ప్రోసిక్యూటు చేయించేస్తాను చూడు నాతమాషా.

(కమల ప్రవేశించును)

(వధూవరులు రామస్వామికి నమస్కరింతురు)

రా :—ఛీ, అవతలకుపో, నిన్ను బలత్కారంగా తెచ్చాడా లేదా చెప్పు నాతమాషా జూపుతాను

కమ :—నాయంతట నేనే వచ్చాను

మూ :—ఇదేను వెళ్లండి కర్రి వెంకటస్వామిగారు (అని నవ్వును)

డా॥ రామారావు నారాయణ మొ!—అయిందేదో అయింది తక్కిన పనులన్నీ సావకాశంగా కానీయండి

రా:—నన్ను అడిగితే నేనే పిల్లనిచ్చి పెండ్లిచేద్దునే యింత నామోషీకి నాకెందుకు తెచ్చావురా నాయనా, నలుగురిలో పరువుపోయింది ఇంకేలాగు బ్రతకడం (అని విచారసూచకముఖం పెడతాడు)

మూ:—ఈముక్క మొదటేచెప్తే బాగుండేదే.

(తెరపడును).

“ ... రెడ్డి ... ” వినుర్వక మండలి.

---

## ఘోరాతిఘోరము.

ఒకనాటి సాయంకాలము మదరాసు బీచిమీద నొక పురుషుడిటునటు దిరుగుచుండెను. ఇంతలో వాని దృష్టిపదములోనికి మరియొక పురుషుడు వచ్చెను. అసంఖ్యాకులైన, నానాజాతులవారితో నిండియుండు నాబీచిమీద వాని దృష్టిపథములో నందరునుండిరి. కాని వాని మ

నస్సుకు వచ్చినవాడన్న మాట. కొంతసేపటికిరువురు గలసికొనిరి. "అయ్యా, మీనివాసమెక్కడ?" అని మొదటివాడడిగెను. "తిరువళిక్కేణి" అని జవాబిచ్చి రెండవవాడు "తమది?" అని ప్రశ్నించెను. "మైలాపూరు" అని వాడు చెప్పెను. మాటలలో వారిరువురకును స్నేహమాయెను. బీచి వదిలిపెట్టి వారు నగరములోనికేగిరి. మొదటివాడు దారిలో "తమ నామధేయము?" అని అడుగుటకు "రామచంద్రుడు" అని చెప్పి యూరకొననేకాని వానిపేరు అడుగలేదు. రెండవయాతడు చూచుటకు చాలవమాయకునివలె గన్పట్టుచుండెను. దారిలో బలవంతముగ కాఫీహోటలునకు దీసుకొనివెళ్లి "అయ్యరూ, యీయనకేమికావలయునో చూడు" అని ఆజ్ఞాపింపగా నాఅయ్యరు పెద్ద హోటలు మేనేజరై యుండియు, స్వయముగా నన్నియునిచ్చెను. రామచంద్రుడు జేబునుండి మనీపర్సుదీసి యిరువురికిని డబ్బు యివ్వబోయెను. "చాలులెండు. యీ మాత్రమునకు మీరివ్వవలెనా?" అని యానూతనుడనెను. అప్పుడయ్యరు "అయ్యా, మీరిచ్చినను నేను పుచ్చుకొనుటకు వీలులేదు. వారి ఖాతాలో వ్రాసెదను" అనుటచే తప్పనిసరిగ రామచంద్రుడా క్రొత్త మనుజునితో నీవలికి వచ్చెను. వారు కొంతదూరము నడచుసరికి వారికెదురుగ వచ్చుచున్న యొక మోటారుకారు వారిని సమీపించి ఆగిపోయెను. "ఇదిమనకారే. కావున దీనిమీద నేగుదమనుటయు, మూగవానివలె రామచంద్రుడు వానిననుసరించెను. వాయువేగమున నాశకటమేగి మైలాపూరులోని యొక మూడంతస్తుల మేడముందాగెను. ఇరువురందుదిగి మేడమెట్లెక్కుచుండగా నొక సుందరయువతి యెదురుగవచ్చి "ఏమింత యాలస్యం చేసినారు. వంటైనది. మడి గట్టుకొన వచ్చును. వారెవరు?" అని అడిగెను.

"నాస్నేహితుడు" అని "అయ్యా, మీరును స్నానమునకు రండు" అనెను. రామచంద్రునకిదియంతయు వింతగనుండెను. తావాని నెరుగడు. కేవలము ముఖపరిచయము మాత్రమే. అతడెంతవలదని బ్రతిమాలికొనినను తప్పినది కాదు. సగము భోజనమగుసరికి రామచంద్రునికి తలనొప్పి వచ్చెను. ఎట్లో భోజనము పూర్తియైన వెనుక వారిష్టాగోష్టి ప్రారంభించిరి. అయిదు నిముసములలో భోజనమొనర్చి గృహిణియు నేగుదెంచెను. ఆమె సరాసరి రామచంద్రుడు కూర్చొనియున్న ప్రదేశమునకేగి యతని కెదురుగ మరియొక కుర్చీలో తానును గూర్చొనెను. అప్పుడతడు లేచి "నాకిక సెలవొసగుడు" అనెను. "సరిపోయినదిలెండు. మాయిల్లు, మాభోజనాదులును మీకు నచ్చలేదా యేమి?" అని యామిత్రుడనెను.

"ఏం మాట. మీయింటికేమి? దివ్యభవనమువలె నున్నది. భోజనమా! నలభీమపాకములను మించియున్నది. మిగిలిన సదుపాయములకిక లెక్కలేదు. కాని నాకు పనియున్నది. సెలవిండు" అని రామచంద్రుడెన్నివిధములనో యడిగెను. అంతే కాని భోజనములో మత్తుమందు కలుపబడినట్లు వానికేమి తెలియును? నిదుర వచ్చుచున్నను క్రొత్తయగుటచే, నింటికి బోవలెననుకొనుచున్న రామచంద్రుడిట్లకేలకు వారు చెప్పినట్లు వినవలసినవాడాయెను. ఒకగదిలోగల



పందిరిపట్టెమంచమాతనికి జూపబడెను. పరుండిన కొలదిసేపటికే ఒడలు తెలియని నిద్రపట్టెను. తెల్లవారగట్ల నాలుగు గంటలకాతనికి మెలకువ వచ్చెను. గదిలోని దీపమారిపోయి యుండెను. తాను పరుండిన గదికాదని యాతడు గ్రహింపగలిగెను. పందిరిపట్టెమంచముపోయి చెక్కమంచముపై నాతడుండెను. ఇంతలో వానిచేతికి మెత్తగ నేదియో తగిలెను. ఏమది? మరియొక శరీరమువలె వానికి స్పర్శవలన తెలియవచ్చెను. భయాశ్చర్యము లొకసారిగా వానినలయించెను. జేబులోనుండి అగ్గిపెట్టెతీసి యొకపుల్ల వెలిగించెను. ఏమున్నది? కొంపమునిగినది? ఏనూతన వ్యక్తితో తనకాక్రితమురోజు బీచిమీద పరిచయమయ్యెనో, ఎవనియింట తాను భోజనమొనరించెనో, వానిభార్య భోజనానంతరము తనకుర్చీకెదురుగ మరియొకకుర్చీలో కూర్చొనిన నవీననాగరికతావలంబుకురాలు గాఢనిద్రబోవుచుండెను.

తక్షణమాతడు మంచము నుండిదిగెను. నోట మాటరాలేదు. శరీరమాపాదమస్తకము కంపించుచుండెను. "ఓభగవంతుడా, ఏమి యీ విచిత్రము, ఇంతటి ఘోరకార్య మెందైన నుండునా నాపరువు మర్యాదలు నిలుపవా?" అని లోలోన దుఃఖించుచు, ఏమిచేయుటకును వీలులేక పారిపోవుటకై ద్వారముదరికేగెను. అది రెండవవైపున బంధింపబడి యుండెను. చీకటిలో నటునిటుదిరుగుచు దైవవశమున మంచము కాళ్ళకడ్డుతగిలి దానిపై బరున్న యాయింటి యామెపై బడెను. అంతనామె యులిక్కిపడిలేచి "అమ్మయ్యో" అని పెద్దకేక వైచెను. గభాలున తలుపు తెరువబడెను చేతిలో టార్చిలైటుతో నాగృహ యజమాని స్తంభించినవానివలె గుమ్మమువద్ద నిలువబడి "కమలా? ఏమది?" అనెను. "ఈదుర్మార్గుడు, నీస్నేహితుడు, ఎట్లో యీగదిలోనికివచ్చి నన్ను బలవంతము చేసినాడు" అని పెద్ద రోదనమొనరింపసాగెను. రామచంద్రుడేమియును బలుకలేక క్రిందకూలబడియుండెను. "ఏమిరా, నీపొగరు? మిత్రుడవని, పెద్దమనుష్యుడవని యెంతో గౌరవించినందులకు నాకే యెసరు పెట్టితివే? ఓరి పయోముఖ విషకుంభమా! తేనెబూసిన కత్తీ! దానికి ప్రతిఫలమిదిగో" అనుచు నాక్రొత్త స్నేహితుడుగ్రుడై చేతికర్రతో రామచంద్రుని నెత్తిపై మోదెను. "హరి హరీ" యనుచు నాతడు స్మృతివిహీనుడయ్యెను.

(సశేషము)

ఇయ్యుణ్ణి దేశికాచార్యులు.